ఈ-పేపర్ తెలుగు డైలీ 8PM

# ఇయ్యాల్టి NEWS

Local 2 GlobaL

https://epaper.eyyaltynews.in/


మంగళవారం,జులై 07, 2026

# సింగరేణికి కేంద్రం బంపర్ ఆఫర్..

## కిషన్ రెడ్డి సార్ మస్త్ గుడ్ న్యూస్!



**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, జూలై 7:** అరేయ్ భాయ్.. మన సింగరేణి కిస్మత్ తిరిగింది చూడు.. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి సారు ఇయ్యా ఢిల్లీల అదిరిపోయే ముచ్చట చెప్పిండు. ఒడిశాలోని 'నైనీ కోల్ బ్లాక్' సింగరేణికే వచ్చేటట్టు గట్టిగా ట్రై చేశామని, దీనివల్ల ఇంకో 35 ఏండ్ల దాకా బొగ్గుకు ఢోకా ఉండదని, ఏకంగా 75 వేల కోట్ల రూపాయల రెవెన్యూ వస్తాదని చెప్పిండు. ఇగ.. కార్మికులకు ఇంకో బంపర్ గుడ్ న్యూస్ ఏందంటే.. 'తాడిచెర్ల-2 కోల్ బ్లాక్' కూడా మన సింగరేణికే ఇస్తున్నారట. దీనికి ప్రధాని కూడా గ్రీన్ సిగ్నల్ ఇచ్చేసింబ్రు. దీంట్లకెళ్లి 182 మిలియన్ టన్నుల బొగ్గు తీయొచ్చంట, అంటే ఇంకో 50 ఏండ్ల దాకా పనికి నఖ్రాలు లేవు. సింగరేణి అంటేనే తెలంగాణ గుండెచప్పుడు.. ఇకపైన అంతా ఖుషీ ఖుషీయే అని కిషన్ రెడ్డి సార్ మస్తుగ చెప్పేసిండు!



కేంద్రం ఇచ్చింది పైసల మూట.. ఇండ్లు కట్టకపోతే గత్తరే అని వార్నింగ్!

2



డైరీతో దొరికిపోయిన డీఎస్పీ భీమ్ రెడ్డి.. బట్టబయలైన వందల కోట్ల అక్రమాస్తులు!

2



భారత్-ఇండోనేషియా మధ్య కీలక ఒప్పందాలు.. తీరనున్న జలసంధి కష్టాలు

2



వరద గత్తరలో వైరం ఖతం..ఎలుకలు, పిల్లులు, పాములు అన్నీ కలసి ఒకే చోట సెటిల్..!

3



ఇటీవల బాపునగర్లో సర్ నమోదు హెల్ప్ డెస్క్ ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కాలేరు



సర్ నమోదు హెల్ప్ డెస్క్ లో ఫారాలు నింపించుకుంటున్న ఓటర్లు

# అంబర్‌పేటల మల్లికార్జున యాదవ్ 'సర్' హడావుడి

- పది మంది టీం.. స్పెషల్ ట్రైనింగ్.. 'సర్' నమోదు క్యాంపు
- రికార్డ్ స్థాయిలో ఆఫ్ లైన్ నమోదు!
- జనాలు ఫుల్ ఖుష్, లీడర్లకు మైండ్ బ్లాంక్..!



మల్లికార్జున్ యాదవ్, బీఆర్ఎస్ నాయకుడు, అంబర్ పేట డివిజన్

### పబ్లిక్‌తో బాండ్ ఏర్పడుతోంది... ఉద్యమ నాయకుడు మల్లికార్జున యాదవ్ ధీమా:

ఈ 'సర్' నమోదు పుణ్యమా అని ప్రతి ఓటరతో ముచ్చట పెట్టే ఛాన్స్ దొరికింది.. కేవలం ఓట్ల కోసమే కాదు, వాళ్ల కష్టసుఖాలు తెలుసుకుని ఇప్పటి నుంచే పబ్లిక్‌తో గట్టి బాండింగ్ ఏర్పడుతోంది. గ్రేటర్ ఎన్నికల ప్రచారంలో ఈ పబ్లిక్ సపోర్ట్ నాకు కొండంత అండ"గా నిలస్తదని ఫుల్ కాన్ఫిడెన్స్‌తో మల్లికార్జన్ యాదవ్ చెప్తున్నాడు.

**ఇయ్యాల్టి న్యూస్, అంబర్‌పేట, జూన్ 7:** ఇంకా నాలుగైదు నెలలు టైముంది కదా అని మిగిలిన లీడర్లు నిమ్మళంగా ఉంటే.. మన అంబర్‌పేట బీఆర్ఎస్ లీడర్, తెలంగాణ ఉద్యమకారుడు మల్లికార్జున యాదవ్ మాత్రం అందరికంటే ముందే ఒక అడుగు ముందుకు వేసిండు.. గ్రేటర్ ఎన్నికల కోసం అంబర్‌పేట నియోజకవర్గంలో ఈసారి కొత్తగా మరో మూడు డివిజన్లు పుట్టుకొచ్చినయ్. దాంతో టికెట్ నాదంటే నాదని లీడర్లు పార్టీ పెద్దల చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారు.

ఇది వరకు ఉన్న అంబర్‌పేట డివిజన్ రెండు ముక్కలై.. ఒకటి అంబర్‌పేట, ఇంకోటి పటేల్‌నగర్ డివిజన్ అయింది. ఎట్లైనా ఈసారి అంబర్‌పేట డివిజన్ బీఆర్ఎస్ టికెట్ కొట్టాలని మల్లికార్జున యాదవ్ గట్టిగ ఫిక్స్ అయిపోయిండు.

### దోమల వేట.. సమస్యల తోట.. ఎమ్మెల్యే సారు సపోర్ట్‌తో ఆట!

మల్లికార్జున యాదవ్ ఊరికే గాలి మాటలు చెప్పే టోడు కాదు భాయ్.. ఎప్పటి నుంచో జర పబ్లిక్‌ల యాక్టివ్‌గా ఉంటడు. ఏ చిన్న సమస్య వచ్చినా లోకల్ ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ సపోర్ట్‌తోటి ఫటాఫట్ సాల్వ్ చేస్తుండు.

మొన్నటికి మొన్న ఏరియాల దోమల బెడద ఎక్కువైతే.. గవర్నమెంట్ కోసం ఎదురుచూడకుండా తన సొంత ఖర్చుతోటి ఫాగింగ్ మిషన్లు తెప్పించి కాలనీలన్నీ తిప్పిండు. దాంతో జనాలు "మల్లికార్జున యాదవ్ తోపు.. మనోడు ఉంటే ఏ లొల్లి ఉండదు" అని మెచ్చుకున్నరు.

### ఫారాల పంచాయితీ.. ఓటర్ల తిప్పలు.. దిమాక్ ఖరాబ్ అవుతున్న సీన్!

ఇప్పుడు నడుస్తున్న ఓటర్ల ఒడబోత 'సర్' నమోదు ప్రక్రియను మల్లికార్జున యాదవ్ ఒక పెద్ద వరంగా మార్చుకున్నడు. బీఎల్వోలు ఓటర్లకు ఫారాలు ఇచ్చి మళ్లీ కలెక్ట్ చేయడం వరకే వాళ్ల డ్యూటీ. కానీ ఆ ఫారాలు ఎట్లా నింపాలో చదువుకున్నోళ్లకు కూడా దిమాక్ ఖరాబ్ అవుతోంది. ఎక్కడ ఏ కాలం తప్పు రాస్తామోనని జనాలు తెగ టెన్షన్ పడ్డారు.

### ఉర్దూ ఓటర్ల కష్టం.. మల్లికార్జున యాదవ్ ఇష్టం.. బాపునగర్‌లో ఫస్ట్ టైమ్ హెల్ప్ డెస్క్!

ఇంకా ఘోరం ఏందంటే.. అంబర్‌పేట డివిజన్ల సగానికి పైగా ముస్లిం ఓటర్లు ఉన్నారు. వాళ్లకు తెలుగుల ఉన్న ఫారాలు నింపడం మస్తు కష్టమైపోయింది. ఈ పంచాయితీని పసిగట్టిన మన మల్లికార్జున యాదవ్, నియోజకవర్గంలోనే ఫస్ట్ టైం అంబర్‌పేట డివిజన్ బాపునగర్‌ల "సర్ నమోదు హెల్ప్ డెస్క్" పెట్టిండు. లాంగ్వేజ్ ప్రాబ్లం రాకుండా, అందరికీ ఈజీగా ఉండేలా ప్లాన్ చేసిండు.

### పది మంది పోరగాళ్లు.. స్పెషల్ ట్రైనింగ్.. రికార్డ్ స్థాయిలో ఆఫ్ లైన్ నమోదు!

హెల్ప్ డెస్క్ అంటే ఊరికే టేబుల్ వేసి కూర్చోబెట్టలేదు భాయ్.. పది మంది చురుకైన పోరగాళ్లను సెలక్ట్ చేసి ..వారికి ప్రత్యేకంగా ట్రైనింగ్ ఇప్పించి క్యాంపుల కూర్చోబెట్టిండు. ఆ పోరగాళ్లు ఓటర్లకు దగ్గరుండి ఫారలన్నీ పక్కాగా నింపుతున్నరు. గత 24 నుంచి ఈ నెల 7వ తేదీ ఇయ్యాల్టి వరకు డివిజన్లలో దాదాపు 60 శాతం నమోదు ఆఫ్ లైన్‌లోనే సక్సెస్‌ఫుల్‌గా పూర్తచేసింబ్రు.. మిగిలిన లీడర్‌లకు చుక్కలు చూపిస్తున్నరు.

### ఓటు బ్యాంకే కాదు.. గుండెల్లో చోటు.. ఎన్నికల రేసులో మల్లికార్జున యాదవ్ రూటు!

ఈ స్మార్ట్ స్కెచ్‌తో మల్లికార్జున యాదవ్ ఒకే దెబ్బకు రెండు పిట్టలను కొట్టేసిండు. ఒకటి జనాల కష్టాలు తీరినయ్, రెండు వచ్చే ఎన్నికల కోసం ఇప్పటి నుంచే ప్రతి ఇంటితో ఒక గట్టి బ్యాండింగ్ ఏర్పడింది. ఓటర్ల లిస్టులో పేర్లు చేర్చడమే కాదు, వాళ్ల లోకల్ లొల్లీలు కూడా నోట్ చేసుకుంటూ ప్రచారంలో అందరికంటే ముందంజలో నిలిచిండు మన లీడర్.



# కమీషనర్ తోటి లొల్లి ఖతం..

## దొంగ ఓట్లకు పడతది ఇక పగడ్బందీ గొల్లెం!

**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, జూలై 7:** జీహెచ్ఎంసీ బడా ఆఫీస్‌ల ఇయ్యాల గ్రేటర్ కమిషనర్ ఆర్.వి. కర్ణన్ సాబ్ గీ స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ పంచాయితీ మీద అన్ని పొలిటికల్ పార్టీల లీడర్లతోటి అఖిలపక్ష మీటింగ్ పెట్టిండు. ఇగ మన బీజేపీ తరపున స్టేట్ ఎలక్షన్ కమిటీ బాస్ మర్రి శశిధర్ రెడ్డి లీడ్ చేస్తూ.. ఏడెల్లి అజయ్ కుమార్, పొన్న వెంకట రమణ, భరద్వాజ్, కె. పవన్ కుమార్ అంతా కలసి మీటింగ్‌కు అటెండ్ అయింబ్రు. మీటింగ్‌ల బీజేపీ లీడర్లు కమిషనర్ సాబ్‌కు గట్టిగానే ముచ్చట చెప్పింబ్రు. "అయ్యా కమీషనర్ సాబ్.. ఫారాలు నింపేటప్పుడు గ్రౌండ్ లెవెల్ ల మస్తు టెక్నికల్ తిప్పలు వస్తున్నాయి. ఫారాలు ఎట్లా నింపాలో క్లారిటీ లేదు. గీ బీఎల్ఓ లకు ఫస్ట్ మంచిగా ట్రైనింగ్ ఇప్పించండి" అని పాయింట్ టు పాయింట్ అడిగారు. అధనంగా, ప్రతి వార్డుల పబ్లిక్‌కు అర్థమయ్యేటట్టు అవగాహన ప్రోగ్రాములు పెట్టాలని, ఈజీ గైడ్‌లైన్స్ అందించింబ్రు. ఆఖరికి లీడర్లు ఏం చెప్పింబ్రంటే.. మా టార్గెట్ ఒక్కటే భాయ్.. ఈ సర్ లొల్లి తోటి లిస్ట్‌ల ఉన్న దొంగ ఓట్లన్నిటికీ 'ఖల్లాస్' చేయాలి, అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి పక్కా ఓటు హక్కు రావాలి అని ఎలక్షన్ కమీషన్‌కు బీజేపీ ఫుల్ సపోర్ట్ ఇస్తదని గట్టిగా దోస్తాన్ హ్యాండ్ ఇచ్చింబ్రు!



# ఇంక నఖ్రాలు నడవయ్..

## సీఎం రేవంత్ అన్న గట్టి ఆర్డర్..

### అంతా డిజిటల్, ఒకటో తారీఖుకే జీతం పక్కా!

**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, జూలై 7:** అరేయ్ భాయ్.. విన్నారా ముచ్చట? మన సీఎం రేవంత్ అన్న పాలనలో పారదర్శకత పెంచాలని మస్త్ ప్లాన్ వేసిండు. అంతా డిజిటల్ చేసేయాలని గట్టిగా ఆర్డర్ పాస్ చేసిండు చూడు. ఈ డిజిటల్ గవర్నెన్స్‌తోటి పబ్లిక్‌కి మంచి సర్వీస్‌లు అందుతాయంట, పైసలు కూడా సీదా లబ్ధిదారుల జేబులకే పోతాయట. గీ మధ్యనే ఈఆర్‌డిఆర్ హెడ్డీ లోని బోధి పెవిలియన్‌లో కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల పంచాయితీ మీద రేవంత్ అన్న ఒక రేంజ్ లో రివ్యూ పెట్టిండు. అసలు మేటర్ ఏంటంటే.. మన రాష్ట్రంలో దాదాపు 4,800 కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ ఏజెన్సీలు ఉంటే, అందులో 4,300 మంది ఏజెన్సీల ఉద్యోగులు ఈఎస్ఐ, పీఎఫ్ పైసలు నొక్కేస్తున్నారని అధికారులు సీఎంకు రిపోర్ట్ ఇచ్చారు. "రొక్కం సర్కారే ఇస్తున్నా.. జీతాలు టైంకి ఇయ్యకుండా దోబూచులాడుతారా?" అని సీఎం అన్న మండిపడిండు. అట్లాంటి ఏజెన్సీల తోటి మజాక్ వద్దు.. గట్టి యాక్షన్ తీస్కోండ్రి అని ఖాసమ్‌గా చెప్పేసిండు. సర్కార్ నౌకరీలతో పాటు కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ చేసేటోళ్లకు కూడా ఒకటో తారీఖు రంగనే అకౌంట్లలో 'టుడింగ్' అని మెసేజ్ పడాలని సీఎం అన్న కరాఖండిగా చెప్పిండు. అందుకోసం అందరి బ్యాంక్ అకౌంట్ డిటెయిల్స్, జీతాల ముచ్చట అంతా కంప్లీట్ డిజిటలైజ్ చేసిన ఆఫీసర్లకు హుకుం జారీ చేసింది. ఇంకేముంది.. ఇకపైన ఏజెన్సీల నఖ్రాలు సాగుతాయి, ఉద్యోగుల కష్టాలకు ఫుల్ స్టాప్ పడ్డట్టే!





# రాన్రమ్మ.. రాన్రీ...కుర్చీలేసి కూసున్నం!..

# బాగ్ అంబర్‌పేటల పద్మమ్మ ముచ్చట..

### బీఎల్‌వోలు లేరు.. ఓటర్లు రారు.. ఖాళీ టేబుళ్ల ముందు పటేలమ్మ..!

**ఇయ్యాల్టి న్యూస్, అంబర్‌పేట, జూలై 7:** గట్లెట్ల కుదురుతది ..పేరుకేమో 'ఓటర్ జాబితా ప్రత్యేక సమగ్ర సర్వే'.. కానీ అక్కడ జనాలు లేక, కనీసం బీఎల్‌వోలు కూడా ముఖం చాటేశారు. అయినా మన లీడర్లు తగ్గరు కదా.. బాగ్ అంబర్‌పేట డివిజన్ సర్ క్యాంప్‌లో మాజీ కార్పొరేటర్ పద్మ వెంకటరెడ్డి మేడం అట్టహాసంగా గడిపారు. పాల్గొనడమంటే గదే.. ఖాళీ టేబుళ్లు వేసుకుని, "రండి బాబు రండి.. రండమ్మా రండి" అన్నట్టు జనాలు ఎప్పుడొస్తారా అని ఎదురుచూస్తూ కూసున్న ఫోటోలు ఇప్పుడు సోషల్ మీడియాలో తిరుగుతున్నాయి. అసలు అక్కడ ఎలాంటి ప్రచారం లేదు, ఓటర్లను చైతన్యపరిచే ముచ్చటే లేదు. ఓటర్ల నమోదు హెల్ప్ డెస్క్ అయితే పెట్టారు కానీ, గిరాకీ లేని అంగడిలా వెలవెలబోయింది. కనీసం బూత్ లెవెల్ అధికారులు కూడా అందుబాటులో లేకపోవడంతో, కేవలం ఫోటోలకు, ప్రచారానికే పరిమితమైందంటూ స్థానికులు నవ్వుతున్నారు. పని జరగకపోయినా.. ప్రచారం మాత్రం పీక్స్‌లో ఉండాలె అనే రేంజ్‌లో మాజీ కార్పొరేటర్ గారి హడావుడి సాగిందన్నమాట..

# కేంద్రం పైసలు గుంజుతోంది..

### ఆటో అన్నల జేబులు ఖాళీ అవుతున్నాయి! కోరంటి చౌరస్తాలో సీఐటీయూ రచ్చ!!

**ఇయ్యాల్టి న్యూస్, అంబర్ పేట, జూలై 7:** సీఐటీయూ పిలుపుతో అంబర్‌పేట కోరంటి చౌరస్తాలో ఆటో అన్నలు రోడ్డెక్కి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సీఐటీయూ లీడర్ జి. రాములు మాట్లాడుతూ.. "కేంద్ర సర్కార్ పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలు పెంచుకుంటూ పోతుంటే.. రోజంతా ఆటో నడిపినా ఇంటికి నయాపైసా





మిగలట్లేదు" అని చెప్పారు.ఆటో కార్మికుల గరం గరం డిమాండ్లు ఇవే:జీఎస్టీ ముచ్చట: పెట్రోల్, డీజిల్‌ను వెంటనే జీఎస్టీ పరిధిలోకి తెచ్చి పన్నులు తగ్గించాలి.ఆటో కార్మికుల కోసం స్పెషల్ సంక్షేమ బోర్డు పెట్టి, పెన్షన్, హెల్త్ ఇన్సూరెన్స్ ఇవ్వాలి. ప్రైవేట్ ఓలా, ఉబర్‌లను బంద్ జేసి, గవర్నమెంటే సొంతంగా ఒక యాప్ తీసుకురావాలి.ఇవి తీర్చకపోతే రాబోయే రోజుల్లో ఆట బొమ్మరాట ఉంటాడని, స్టేట్ వైడ్ లొల్లి పెద్దగా సమస్యలు ఉన్న లీడర్లు లక్ష్మణ్, మోహన్, సోమయ్య గట్టిగ చరించింబ్రు.

# మనవడికి దెబ్బ తాకితే తాత గుండె తల్లడిల్లె..

## హాస్పిటల్‌కు కేసీఆర్ సారు పరుగెత్తుకొచ్చే!

**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, జూలై 7:** అరేయ్ భాయ్.. ఇదో పెద్ద ముచ్చట వినండి. నిన్న సాయంత్రం మన కేటీఆర్ కొడుకు హిమాన్షు గాయపడ్డాడట. గీ విషయం తెల్వడమే ఆలస్యం చేయకుండా.. తాత ప్రేమ ఊరుకుంటుందా భాయ్.. మనవడికి దెబ్బ తాకిందనేసరికి బీఆర్ఎస్ బాస్ కేసీఆర్ సారు దిల్ తల్లడిల్లిపోయింది. సీదా ఏఐజీ హాస్పిటల్‌కు పరుగెత్తుకొచ్చి, మనవడి పక్కన కూర్చొని మరీ పరామర్శించిండు.



ఇదంతా చూస్తుంటే "మొగ్గకు దెబ్బ తగిలితే.. చెట్టుకే నొప్పి పుట్టినట్టు" తాత-మనవళ్ల గట్టి లవ్ ఏంటో అందరికీ సమజ్ అయిపోయింది. ఇక హిమాన్షు గాయం మీద కేటీఆర్ అన్న సోషల్ మీడియాలో సీదా క్లారిటీ ఇచ్చిండు. గాయమైతే అయ్యింది కానీ.. గదేం పెద్ద దెబ్బ కాదు, చిన్న గాయమే అని చెప్పిండు. గిప్పుడు డాక్టర్ల పర్యవేక్షణలో మస్త్ ట్రీట్మెంట్ నడుస్తోందని, ఇంకొద్ది రోజుల్లోనే హిమాన్షు గాడు మళ్లీ ఫుల్ ఖతర్నాక్ జోష్‌తోటి మన ముందుకు వస్తాడని అన్న భరోసా ఇచ్చిండు. హిమాన్షు ఆరోగ్యం ఎట్లుందో ఏంటో అని తెగ టెన్షన్ పడిపోతూ ఫోన్లు, మెసేజ్‌లు కొట్టిన లీడర్‌లకు, పబ్లిక్‌కి, అభిమానులకు కేటీఆర్ అన్న దిల్ సే థాంక్స్ చెప్పిండు.



మ్యూచువల్ బదిలీల కోసం గట్టి రిక్వెస్ట్!

# ఏపీకి పోతాం సార్ .. డీజీపీని కలిసిన హోంగార్డుల ముచ్చట..

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, జూలై 7:** ఏపీ స్థానికత ఉండి మన తెలంగాణల డ్యూటీలు చేస్తున్న హోంగార్డులు "మమ్మల్ని మా సొంత రాష్ట్రానికి పంపించేయండి సార్" అని వేడుకుంటున్నారు. అట్లనే ఏపీలో ఉన్న తెలంగాణ హోంగార్డులు కూడా ఇటు వచ్చేయాలని చూస్తున్నారు. "ఇద్దరి మధ్య అండర్ స్టాండింగ్ కుదిరితే.. మ్యూచువల్ ట్రాన్స్‌ఫర్ పెట్టి అటూ ఇటూ పంపించేయొచ్చు కదా" అనేది వీళ్ల కోరిక. ఇయ్యాల భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం జిల్లాల టూర్ కోసం వచ్చిన తెలంగాణ డీజీపీ సీవీ ఆనంద్ సార్‌ను, ఖమ్మం సీపీ సునీల్ దత్ సారు పర్మిషన్‌తో ఖమ్మం జిల్లా హోంగార్డ్స్ సంక్షేమ సంఘం నాయకులు మర్యాదపూర్వకంగా కలిసింబ్రు. సార్‌కి మంచిగా పూలబొక్కే ఇచ్చి, తమ బాధలు రాసి ఉన్న మెమోరాండం చేతిలో పెట్టింబ్రు.ఈ పంచాయితీ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా హోంగార్డ్స్ ప్రెసిడెంట్ బంక శ్రీను, నేషనల్ వైస్ ప్రెసిడెంట్ ఈ. వెంకటేశ్వర్లు, మాజీ ప్రెసిడెంట్ మొహమ్మద్ రఫీ, సీనియర్ అడ్వైజర్లు ఎస్కే రహీం, నాగరాజు, భాస్కరరావు, రామకృష్ణ, వెంకన్న తదితర హోంగార్డ్ ఆఫీసర్లు సార్‌కి మేటర్ సమజ్ జేసింబ్రు.

ఇయ్యాల్టి NEWS
Local 2 GlobaL
https://epaper.eyyaltynews.in/



# నాలుగు రోజుల లాభాలకు బ్రేక్..

## స్వల్పంగా నష్టపోయిన సూచీలు



**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, జూలై 7:** నాలుగు సెషన్లుగా కొనసాగుతున్న స్టాక్ మార్కెట్ల లాభాల జోరుకు ఇయ్యాల బ్రేక్ పడింది. మెటల్, రియల్టీ రంగాల షేర్లలో అమ్మకాల ఒత్తిడి పెరగడంతో దేశీయ సూచీలు స్వల్ప నష్టాలతో ముగిశాయి. ఐటీ, కన్స్యూమర్ రంగ షేర్లలో కొనుగోళ్ల మద్దతు లభించినప్పటికీ, అది మార్కెట్లను పూర్తిగా నష్టాల నుంచి బయట పడేయలేకపోయింది. ఇన్వెస్టర్లు లాభాల స్వీకరణకు మొగ్గు చూపడంతో సూచీలు ఫ్లాట్‌గా ముగిశాయి. ఈరోజు ట్రేడింగ్ ముగిసే సమయానికి.. బీఎస్ఈ సెన్సెక్స్ 104.35 పాయింట్ల నష్టంతో 78,180.72 వద్ద స్థిరపడింది. అలాగే, ఎన్ఎస్ఈ నిఫ్టీ 31.65 పాయింట్లు స్వల్పంగా తగ్గి 24,398.70 వద్ద ముగిసింది. రోజంతా సూచీలు పరిమిత శ్రేణిలోనే కదలాడాయి.



# కేంద్రం ఇచ్చింది పైసల మూట..

## ఇండ్లు కట్టకపోతే గత్తరే అని వార్నింగ్ !

**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, జూలై 7:** హైదరాబాద్ పేదోళ్లకు కేంద్రం మస్తు ఖుష్ఖబర్ చెప్పింది భాయ్! పీఎం ఆవాస్ యోజన కింద తెలంగాణకు కొత్తగా ఇంకో 8,338 ఇండ్లు ఇచ్చింది. దీనికోసం 125 కోట్లు సాంక్షన్ చేసి, ఫస్ట్ ఇన్‌స్టాల్‌మెంట్ కింద 50 కోట్లు అకౌంట్ల వేసేసింది. గిది చూసి మన పబ్లిక్ అంతా 'ఫుల్ ఖుషీ' అవుతున్నారు. కానీ ఇక్కడే అసలు లొల్లి ఉంది! పాత పైసలనే సరిగ్గా ఖర్చు పెట్టలేదని, నిధులు పెండింగ్‌లో పెట్టినందుకు రాష్ట్ర సర్కార్‌పై కేంద్రం మస్తు గరం అయింది. పైగా "సెప్టెంబర్ 30 లోపు పాత ఇండ్ల ముచ్చట ఖతం చేయాలె" అని గట్టి డెడ్‌లైన్ పెట్టింది. ఆ టైం దాటితే సబ్సిడీలు 'నహీ మిలేగా' అని తేల్చి చెప్పింది. కరెంట్, నీళ్లు, రోడ్ల ముచ్చట చూస్కోమంటూనే.. ఇండ్లు కట్టకపోతే మాత్రం గత్తర అవుతుందని వార్నింగ్ ఇచ్చింది!

# 'రామాయణం, మహాభారతం మన బంధానికి పునాది'

## - ఇండోనేసియా పార్లమెంటులో మోదీ కీలక వ్యాఖ్యలు



**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, జూలై 7:** ఇండోనేసియా పర్యటనలో ఉన్న భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ– ఆ దేశ పార్లమెంటును ఉద్దేశించి చేసిన ప్రసంగంలో కీలక వ్యాఖ్యలు చేశారు. భారత్ ఇండోనేసియా సంబంధాల చారిత్రక, సాంస్కృతిక, వ్యూహాత్మక ప్రాధాన్యాన్ని వివరించారు. రెండు దేశాల మధ్య బంధం సముద్రంతో కాకుండా వేల ఏళ్ల చరిత్ర, సంస్కృతి, ఆధ్యాత్మిక వారసత్వంతో ముడిపడి ఉందని ఆయన పేర్కొన్నారు. సముద్రం ఎప్పుడూ రెండు దేశాల్ని విడదీయలేదని, అది ఎప్పటికీ రెండు దేశాల అనుబంధానికి వారధిగా నిలిచిందని చెప్పారు. ఇండోనేసియా పార్లమెంట్ సభ్యుల్ని ఉద్దేశించి మాట్లాడిన మోదీ– ప్రబోవో సుబియాంటోతో జరిగిన చర్చలు ఇరు దేశాల సమగ్ర వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేస్తాయని చెప్పారు. 2018లోనే ప్రారంభమైన ఈ భాగస్వామ్యం ఇప్పుడు అభివృద్ధి, భద్రత, సాంకేతికత, విద్య, సంస్కృతి వంటి ఎన్నో రంగాలకు విస్తరించిందన్నారు. ఈ సందర్భంగానే రామాయణం, మహాభారతం రెండు దేశాల బంధానికి పునాది అని వ్యాఖ్యానించారు మోదీ. 'భారత్–ఇండోనేసియాను కేవలం సముద్రం మాత్రమే కలపలేదు. మనకు ఉమ్మడి చరిత్ర ఉంది. రామాయణం, మహాభారతం, నలందా విజ్ఞాన సంపద మన బంధానికి పునాది. వయాంగ్ కళారూపం, నృత్యం, సంగీతం, బొరోబుదూర్, ప్రంబనన్ వంటి అద్భుత కట్టడాలు మన సాంస్కృతిక అనుబంధానికి నిదర్శనం. ఇండోనేసియా జాతీయ చిహ్నమైన గరుడ, బాలి యాత్ర ఉత్సవం కూడా మన మధ్య ఉన్న బంధాన్ని గుర్తు చేస్తాయి' అని మోదీ పేర్కొన్నారు.



# భారత్-ఇండోనేషియా మధ్య కీలక ఒప్పందాలు..

## తీరనున్న జలసంధి కష్టాలు

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, జూలై 7:** భారత్–ఇండోనేషియా మధ్య సంబంధాలు బలపడుతున్నాయి. రెండు దేశాల మధ్య కీలక ఒప్పందాలు జరిగాయి. ప్రధాని మోడీ ప్రస్తుతం ఇండోనేషియాలో పర్యటిస్తున్నారు. సోమవారం ఇండోనేషియాకు వెళ్లిన మోడీకి ఘనస్వాగతం లభించింది. అనంతరం మంగళవారం రెండు దేశాల మధ్య కీలక ఒప్పందాలు జరిగాయి. ఈ సందర్భంగా మోడీ మాట్లాడుతు.. పహల్గామ్ ఉగ్ర దాడి సమయంలో భారత్‌కు అండగా నిలిచిన ఇండోనేషియాకు కృతజ్ఞతలు తెలిపారు.ఇరు దేశాల మధ్య సాంస్కృతిక సంబంధాలను ప్రధాని ప్రశంసించారు. ఇండోనేషియా జాతీయ చిహ్నమైన గరుడ, బాలిలోని ఉత్సాహభరితమైన పండుగలు వంటి.. రెండు దేశాలను కలిపి ఉంచే సాంస్కృతిక చిహ్నాలను కూడా ప్రస్తావించారు. రెండు దేశాల వంట సంప్రదాయాలను పోల్చారు. ఇండోనేషియా క్రుపుక్ లేదా భారతదేశపు పాపడ్‌లలో ఏది ఎక్కువ కరకరలాడుతుందో నిర్ణయించడం కష్టమని.. కానీ మసాలా, ఇండోనేషియా బంబు రెండూ నిత్యజీవితానికి రుచిని తెచ్చిపెడతాయని అన్నారు.

# రెవెన్యూ, ఆర్డీవో, సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలకు మహర్దశ

**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, జూలై 7:** రాష్ట్రంలో రెవెన్యూ పరిపాలనను మరింత బలోపేతం చేయడం, ప్రజలకు ఆధునిక సేవలు అందించాలనే లక్ష్యంతో దశల వారీగా తహశీల్దార్, ఆర్డీవో, సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలకు శాశ్వత భవనాల నిర్మాణాన్ని ప్రభుత్వం వేగవంతం చేస్తోందని రాష్ట్ర రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. భవనాల నిర్మాణాలపై మంగళవారం అధికారులతో మంత్రి సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తొలి విడతలో అద్దె భవనాలు, శిథిలావస్థలో ఉన్న 107 తహశీల్దార్ కార్యాలయాలు, 10 ఆర్డీవో కార్యాలయాలకు రూ.263 కోట్లతో, అలాగే స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖకు సంబంధించి రూ.97 కోట్లతో 48 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలు, ఆదిలాబాద్, ఖమ్మం, మహబూబ్‌నగర్ జిల్లాల్లో జిల్లా రిజిస్ట్రార్ కార్యాలయాలు, నిజామాబాద్, వరంగల్ జిల్లాల్లో డీఐజీ కార్యాలయాలను నిర్మిస్తున్నట్లు చెప్పారు. ఈ మొత్తం భవనాల కోసం రెండు విభాగాలకు సంబంధించి రూ.360 కోట్లతో పరిపాలనా అనుమతులు జారీ చేసినట్లు తెలిపారు. ఈ భవనాలన్నీ ఒకే నమూనాలో, ఆధునిక సౌకర్యాలతో నిర్మించి ప్రజలకు వేగవంతమైన, పారదర్శకమైన సేవలు అందించేలా రూపొందిస్తామని చెప్పారు. వీటి నిర్మాణ బాధ్యతను తెలంగాణ హౌజింగ్ కార్పొరేషన్‌కు అప్పగించినట్లు తెలిపారు. ప్రజలకు మెరుగైన మౌలిక




సదుపాయాలు కల్పించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని మంత్రి పేర్కొన్నారు.



# ఈసీ నోటీసులకు సమాధానం చెప్పండి

## - కల్వకుంట్ల కవితకు సూచించిన ఢిల్లీ హైకోర్టు

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, జూలై 7:** టీఆర్ఎస్ పేరు విషయంలో ఎన్నికల కమిషన్ అభ్యంతరాలపై కల్వకంట్ల కవిత దిల్లీ హైకోర్టును ఆశ్రయించింది. టీఆర్ఎస్ పేరును తన పార్టీ పేరుగా ఖరారు చేయాలని పిటిషన్‌లో ఆమె విజ్ఞప్తి చేశారు. విచారణకు స్వీకరించిన ధర్మాసనం ముందుగా జూన్ 23న ఈసీ ఇచ్చిన నోటీసుకు సరైన రీతిలో సమాధానం చెప్పాలని ఆదేశించింది. ఈ సమయంలో ఆదేశాలు జారీచేస్తే ఈసీ విధుల్లో జోక్యం చేసుకోవడమేనని తెలిపింది. టీఆర్ఎస్ రిజిస్ట్రేషన్‌పై తీవ్రమైన అభ్యంతరాలు వచ్చాయని కోర్టు గుర్తు చేసింది. అభ్యంతరాలు ఏమీ ఇవ్వలేదని, వ్యక్తిగతంగా వాదనలకు అవకాశం ఇవ్వలేదని కవిత న్యాయవాదులు వాదించారు. నిబంధనల ప్రకారమే నడుచుకున్నామని ఈసీ తెలిపింది. టీఆర్ఎస్ అనేది ఒకే పేరుగా కనిపిస్తుందని ప్రత్యామ్నాయ పేర్లు ఇవ్వాలని, తెలంగాణ రక్షణ సమితి పేరు టీఆర్ఎస్‌కు అర్థం వచ్చేలా ఉందని హైకోర్టు పేర్కొంది. ఈసీ లేవనెత్తిన అభ్యంతరాలకు సమాధానం చెప్పాలని, ఈసీకి సమాధానాలు చెప్పాకే కోర్టుకు రావాలని కవితకు న్యాయస్థానం సూచించింది.



# విజయ్ గెలుపును సవాల్ చేస్తూ పిటిషన్..

## విచారణకు స్వీకరించిన హైకోర్టు

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, జూలై 7:** తమిళనాడు రాజకీయాల్లో ప్రభంజనం సృష్టించి సీఎం పీఠం ఎక్కిన దళపతి విజయ్‌కు కొంత ఇబ్బందికర పరిస్థితి తలెత్తింది. ఆయన ఎన్నికల విజయాన్ని సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్లను మద్రాస్ హైకోర్టు విచారణకు స్వీకరించింది. ఆయనతో పాటు రాష్ట్ర క్రీడా శాఖ మంత్రి ఆదవ్ అర్జున గెలుపుపై వచ్చిన పిటిషన్లను కూడా జస్టిస్ వీ లక్ష్మీనారాయణన్ ఏకసభ్య ధర్మాసనం విచారణకు స్వీకరించింది. పిటిషన్లలో ఉన్న కొన్ని టెక్నికల్ లోపాలను వారం రోజుల్లోగా సరిదిద్దాలని కోర్టు ఆదేశించింది. ఆ ప్రాసెస్ పూర్తి కాగానే విజయ్‌తో పాటు మంత్రికి 3 వారాల గడువిస్తూ రిజిస్ట్రీ నోటీసులు జారీ చేయనుంది.అయితే, ఈ వ్యవహారంలో హైకోర్టు జడ్జి ఒక కీలక నిర్ణయం తీసుకున్నారు. సాధారణంగా ఏళ్ల తరబడి సాగే ఈ ఎన్నికల పిటిషన్ల విచారణను అత్యంత వేగంగా, కేవలం ఆరు నెలల లోపే పూర్తి చేయాలని స్పష్టం చేశారు. విజయ్ విజయాన్ని సవాలు చేస్తూ డీఎంకే అభ్యర్థి ఇనిగో ఇరుదయరాజ్ ఈ పిటిషన్ వేశారు. నామినేషన్ అఫిడవిట్‌లో విజయ్ తనపై ఉన్న పెండింగ్ కేసుల వివరాలను దాచారని, అలాగే ఎన్నికల ఖర్చులను కూడా పూర్తిగా చూపించలేదని ఇనిగో తన ఫిర్యాదులో ఆరోపించారు.



# బీఎల్‌వోలను ఎంఐఎం, కాంగ్రెస్ నేతలు బెదిరిస్తున్నారు: రాంచందర్‌రావు


**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, జూలై 7:** బీజేపీ తెలంగాణ అధ్యక్షుడు రాంచందర్ రావు ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారిని ఆ పార్టీ బృందం కలిసింది. ఈ సందర్భంగా సర్ విషయంలో ఎంఐఎం పార్టీ వ్యవహరిస్తున్న తీరు సరిగ్గా లేదని రాంచందర్ రావు ఫిర్యాదు చేశారు. సర్ ప్రక్రియ సజావుగా జరిగేలా చర్యలు తీసుకోవాలని సీఈవోను కోరారు. అనంతరం బీజేపీ తెలంగాణ చీఫ్ మీడియాతో మాట్లాడుతూ.. పలు ప్రాంతాల్లో బీఎల్‌వోలను ఎంఐఎం, కాంగ్రెస్ నేతలు బెదిరిస్తున్నారని తెలిపారు. ఇంటింటికీ వెళ్లకుండా బీఎల్‌ఓలను అడ్డుకుంటున్నారని ఆరోపించారు. పలువురు ఓటర్లకు ఫారాలు అందడం లేదని రాంచందర్ రావు తెలిపారు. తెలుగు ఫారాలతో ఇతర రాష్ట్రాల ఓటర్లకు ఇబ్బందులు ఎదురవుతున్నాయన్నారు. హైదరాబాదే కాకుండా అవసరమైన అన్ని ప్రాంతాల్లో ఇంగ్లీష్ ఫారాలు అందించాలని కోరినట్లు తెలిపారు. ఓటర్ల జాబితా లోపాలపై చర్యలు తీసుకోవాలని సీఈవోను కోరినట్లు రాంచందర్‌రావు పేర్కొన్నారు



# కేరళంలో భారీ వర్షాలు..

## వయనాడ్‌లో విరుచుకుపడిన కొండచరియలు..

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, జూలై 7:** కేరళంలో కురుస్తున్న భారీ వర్షాలు మరోసారి వయనాడ్ జిల్లాలో ప్రమాదానికి దారితీశాయి. మంగళవారం మీప్పాడి సమీపంలోని కల్లాడి ప్రాంతంలో నిర్మాణంలో ఉన్న సొరంగ మార్గం వద్ద భారీ కొండచరియలు విరిగిపడ్డాయి. ఈ ఘటనలో పలువురు కార్మికులు శిథిలాల కింద చిక్కుకున్నట్లు అధికారులు అనుమానిస్తున్నారు. సహాయక బృందాలు వెంటనే రంగంలోకి దిగి గాలింపు చర్యలు చేపట్టాయి .వయనాడ్ ప్రాంతంలో సోమవారం అర్ధరాత్రి నుంచి భారీ వర్షాలు కురుస్తున్నాయి. దీంతో భారీగా మట్టి, బండరాళ్లు ఒక్కసారిగా కొండపై నుంచి కూలిపడి నిర్మాణ ప్రాంతాన్ని పూర్తిగా కప్పివేశాయి. ప్రమాదం సంభవించగానే అక్కడ ఉన్న కార్మికులు ప్రాణభయంతో పరుగులు తీశారు. ప్రాథమిక సమాచారం ప్రకారం ఈ ఘటనలో కనీసం ఐదుగురు గాయపడగా, మరికొందరు మట్టిలో చిక్కుకుని ఉండొచ్చని అధికారులు భావిస్తున్నారు



# ఓ వైపు ఖమేనీ అంత్యక్రియలు..

## ఇంకోవైపు టర్కీలో ట్రంప్ పర్యటన.. సర్వత్రా ఉత్కంఠ

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, జూలై 7:**


అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మంగళవారం నాటో సదస్సు కోసం టర్కీ రాజధాని అంకారాకు చేరుకున్నారు. విమానాశ్రయంలో టర్కీ అధ్యక్షుడు రెసెప్ తయ్యిప్ ఎర్డోగాన్ స్వయంగా ట్రంప్‌కు ఘన స్వాగతం పలికారు. చాలా సేపు ముచ్చటించుకున్నారు. అనంతరం ముందుకు కదిలారు. ఇక నాటో సదస్సు సందర్భంగా ట్రంప్.. ఎర్డోగాన్‌తో ద్వైపాక్షిక సమావేశంతో పాటు ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్స్కీ, సిరియా అధ్యక్షుడు అహ్మద్ అల్–షరాతో కూడా భేటీ కానున్నారు. ఈ నేపథ్యంలో సదస్సు అంతర్జాతీయంగా ప్రాధాన్యత సంతరించుకుంది. ఇక టర్కీకి యుద్ధ విమానాలు విక్రయించే ప్రాతిపాదనకు ట్రంప్ ఓకే చెప్పే అవకాశం ఉంది. అయితే ఈ నిర్ణయాన్ని ఇజ్రాయెల్ వ్యతిరేకించే ఛాన్సుంది.కాగా..ట్రంప్ రాకకు ముందే నాటో కూటమి బిలియన్ డాలర్ల విలువైన పలు రక్షణ ప్రాజెక్టులను ఆవిష్కరించింది. సభ్య దేశాలు రక్షణ వ్యయాలను పెంచి, వాటిని ఆధునిక ఆయుధ సామర్థ్యాలుగా మార్చుతున్నాయని అమెరికాకు చూపించేందుకు ఈ ప్రదర్శన నిర్వహించినట్లు అధికారులు తెలిపారు. నాటో ప్రధాన కార్యదర్శి మార్క్ రుట్టే మాట్లాడుతూ.. "ఇది ఎంతో విలువైన పెట్టుబడి. సభ్య దేశాలు రక్షణ రంగంలో భారీగా పెట్టుబడులు పెడుతున్నాయి. అవి ప్రత్యక్ష సైనిక సామర్థ్యాలుగా మారుతున్నాయి." అని పేర్కొన్నారు. టర్కీలో జరిగిన రక్షణ పరిశ్రమ సదస్సులో అత్యాధునిక సాంకేతిక ప్రదర్శనలు, వీడియో ప్రజెంటేషన్ల మధ్య ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.

# దేశంలో త్వరలో ఈ25 పెట్రోల్.. క్లారిటీ ఇచ్చిన కేంద్రం..!

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, జూలై 7:** దేశవ్యాప్తంగా 25 శాతం ఇథనాల్ కలిపిన పెట్రోల్ ను త్వరలో ప్రవేశపెట్టనున్నట్లు వస్తున్న వార్తలపై కేంద్ర ప్రభుత్వం స్పష్టత ఇచ్చింది. అలాంటి ప్రతిపాదన ఏదీ ప్రస్తుతం తమ పరిశీలనలో లేదని తేల్చి చెప్పింది. ఈ వదంతుల నేపథ్యంలో వాహనదారుల్లో నెలకొన్న ఆందోళనలను నివృత్తిచేసే ప్రయత్నం చేసింది. ఈ25 ఇంధనాన్ని తక్షణమే అందుబాటులోకి తీసుకువస్తున్నారన్న ప్రచారంలో




వాస్తవంలేదని కేంద్రం స్పష్టంచేసింది.వివిధ వాహన మోడళ్లపై ఈ25 మిశ్రమం అనుకూలతపై ప్రస్తుతం పరీక్షలు కొనసాగుతున్నాయని, పూర్తిస్థాయి నివేదికలు అందిన తర్వాతే దీనిపై విధానపరమైన నిర్ణయం తీసుకుంటామని అధికారులు స్పష్టంచేశారు. ప్రస్తుతం దేశవ్యాప్తంగా అందుబాటులో ఉన్న ఈ20 (20 శాతం ఇథనాల్) పెట్రోల్ సురక్షితమైనదని, అది సమర్థవంతంగా పనిచేస్తోందని వారు తెలిపారు. ముడి చమురు దిగుమతులు తగ్గించడం, పర్యావరణ పరిరక్షణ, చెరకు రైతులను ఆదుకోవడం వంటి లక్ష్యాలతో కేంద్ర ప్రభుత్వం ఇథనాల్ బ్లెండింగ్ కార్యక్రమాన్ని ప్రోత్సహిస్తోంది.



# ఫ్రాన్స్ అధ్యక్షుడు మాక్రాన్‌కు తప్పిన ప్రమాదం..

## ఆయన బసచేసిన హోటల్ దగ్గర భారీ పేలుళ్లు

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, జూలై 7:** సిరియా పర్యటనలో ఉన్న ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మాక్రాన్ కు పెను ప్రమాదం తప్పింది. రాజధాని డమస్కస్‌లో ఆయన బసచేసిన హోటల్ సమీపంలో మంగళవారం వరుస పేలుళ్లు సంభవించాయి. అయితే ఈ ఘటనలో మాక్రాన్ సురక్షితంగా ఉన్నారని, పేలుళ్ల తర్వాత కూడా ఆయన తన పర్యటనను యథావిధిగా కొనసాగించారని ఫ్రాన్స్ అధ్యక్ష భవనం ప్రకటించింది. డమస్కస్‌లోని మాక్రాన్ బస చేసిన హోటల్‌కు సమీపంలో ఈ బాంబు పేలుళ్లు జరిగాయి. ఈ ఘటనను సిరియా భద్రతా వర్గాలు ధ్రువీకరించాయి. పేలుళ్ల అనంతరం అధికారులు వెంటనే అప్రమత్తమై ఆ ప్రాంతానికి వెళ్లే రహదారులను మూసివేసి భద్రతను కట్టుదిట్టంచేశారు. సంఘటనా స్థలం నుంచి పొగలు వస్తున్నట్లు రాయిటర్స్ ప్రతినిధి ఒకరు తెలిపారు. పేలుళ్లు జరిగిన సమయంలో మాక్రాన్ తన కాన్వాయ్‌లో వేరే కార్యక్రమానికి వెళుతున్నారని, ఆయనకు పేలుళ్ల శబ్దం కూడా వినిపించలేదని ఫ్రాన్స్ అధ్యక్ష కార్యాలయం స్పష్టంచేసింది.



# డైరీతో దొరికిపోయిన డీఎస్పీ భీమ్ రెడ్డి..

## బట్టబయలైన వందల కోట్ల అక్రమాస్తులు!

**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, జూలై 7:** ఆదాయానికి మించి ఆస్తులు కూడబెట్టారన్న ఆరోపణలతో సంచలనం సృష్టించిన తెలంగాణ డీఎస్పీ సంకిరెడ్డి భీమ్ రెడ్డిని అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) అధికారులు నిన్న సాయంత్రం అరెస్ట్ చేశారు. హైదరాబాద్‌లోని పోలీస్ కంప్యూటర్ సర్వీసెస్‌లో (పీసీఎస్) డీఎస్పీగా పనిచేస్తున్న ఆయన్ను, ఇబ్రహీంబాద్‌లోని వెసెల్లా మీడోస్‌లో ఉన్న నివాసంలో అదుపులోకి తీసుకున్నారు. ఆయనను ఏసీబీ ప్రత్యేక కోర్టులో హాజరుపరచనున్నట్లు అధికారులు తెలిపారు. తన సర్వీసు కాలంలో అవినీతి, అక్రమ మార్గాల ద్వారా భీమ్ రెడ్డి భారీగా ఆస్తులు కూడబెట్టినట్లు ఏసీబీ తన అభియోగాల్లో పేర్కొంది. ఈ కేసు దర్యాప్తులో భీమ్ రెడ్డి చేతిరాతతో ఉన్న ఒక వ్యక్తిగత డైరీ అత్యంత కీలకమైన సాక్ష్యంగా మారింది. జులై 2న ఏసీబీ అధికారులు తెలంగాణ, కర్ణాటక రాష్ట్రాల్లోని ఆయన బంధువులు, స్నేహితులు, బినామీలకు సంబంధించిన మొత్తం 16 ప్రాంతాల్లో ఏకకాలంలో సోదాలు నిర్వహించారు. ఈ సోదాల్లోనే భీమ్ రెడ్డికి చెందిన డైరీ లభించింది. ఈ డైరీలో తన ఆస్తులు, పెట్టుబడులు, బినామీల పేర్లను ఆయన స్వయంగా రాసుకున్నట్లు అధికారులు గుర్తించారు. ఆసక్తికరంగా, మే నెలలో చార్‌ధామ్ యాత్రకు తన భార్యతో కలిసి వెళ్లే ముందు ఆయన ఈ డైరీని రాసి, దాని స్కాన్ కాపీలను తన ఇద్దరు కుమారులకు వాట్సాప్ ద్వారా పంపినట్లు దర్యాప్తులో తేలింది. ఈ డైరీ ఆధారంగానే ఏసీబీ అధికారులు అనేక ఆస్తులు, ఆర్థిక లావాదేవీలను గుర్తించగలిగారు.


ఇయ్యాల్టి NEWS Local 2 GlobaL
https://epaper.eyyaltynews.in/

## సినిమా ఆపినా 'సట్లుజ్' తోపు గురూ.. దిల్జీత్‌కు ఆర్జీవీ సలాం!

**ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, జూలై 7:** బాలీవుడ్ నటుడు దిల్జీత్ దోసాంజ్, హనీ టెహ్రాన్ కాంబోలో వచ్చిన సినిమా 'సట్లుజ్' . పంజాబ్‌కు చెందిన హక్కుల పోరాట వీరుడు జస్వంత్ సింగ్ ఖల్రా నిజ జీవిత కథ. నాలుగేళ్ల తర్వాత జీ5 ఓటీటీలోకి వస్తే.. ఐటీ రూల్స్, సెక్యూరిటీ లొల్లి అని చెప్పి కేంద్ర ప్రభుత్వం రెండు రోజులకే ఈ సినిమాను తీసేసింది. అయినా జనాలు ఇప్పటికే డౌన్‌లోడ్‌లు చేసుకొని చూసేస్తున్నారనుకో!

ఇక మన ఫుల్ వివాదస్పద రామ్ గోపాల్ వర్మ ట్విట్టర్‌లో డైరెక్టర్ ఖుష్ అయిపోయి పెద్ద పోస్ట్ పెట్టిండు.అసలు ఆర్జీవీ ఏమన్నాడంటే: "ఇది ఉత్త సినిమా కాదు భాయ్.. మన చరిత్రలో ఉన్న ఒక పెద్ద గాయం. దిల్జీత్ దోసాంజ్ ఏ ముతక హీరోయిజం చూపించకుండా, కళ్లతోనే కోపాన్ని చూపిస్తూ కిర్రాక్ యాక్టింగ్ చేసిండు. అర్జున్ రాంపాల్ కూడా సిస్టమ్‌లో ఉన్న కుళ్లను మస్తు చూపించిండు."

"కథలో ఎక్కడా మసాలాలు దట్టించకుండా, అసలు నిజాల్ని ఇన్వెస్టిగేటివ్ థ్రిల్లర్‌లా డైరెక్టర్ హనీ ట్రెహన్ గట్టిగా చూపెట్టిండు. ఇట్లా పవర్‌ఫుల్ ఉన్నోళ్లను భయపెట్టే సినిమానే అసలైన కళ. సత్యాన్ని ఎంతగానో చూస్తే.. అంతకన్నా గట్టిగా" అని ఆర్జీవీ సర్కార్‌పై కామెంట్లు చేసిండు.






## యాషిక ఆనంద్ పరువపు పొంగులు.. కేక పెట్టిస్తోందిగా.




**ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, జూలై 7:**

ఢిల్లీలో పుట్టి... చెన్నైలో సెటిలైన బ్యూటీ యషికా ఆనంద్. ఫ్యాషన్ మోడల్, టీవీ నటిగా కెరీర్ ప్రారంభించిన ఈ పంజాబీ ఫ్యామిలీ నటి... ధురువంగల్ పత్తినారు సినిమాతో సిల్వర్ స్క్రీన్‌పై ఎంట్రీ ఇచ్చింది. తాజాగా ఈ అమ్మడు తన పరువపు పొంగులు వలకబోస్తూ ఫోటోలు షేర్ చేసింది

## అందాల హద్దుల్ని చెరిపేస్తూ.. ఈశా గుప్త పరువాలు

**ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, జూలై 7:**


మిస్ ఇండియాగా తెరపైకి వచ్చిన ఈశా గుప్తా బోల్డ్ అండ్ బ్యూటీ అందాలతో సోషల్ మీడియాలో పిచ్చెక్కిస్తోంది. ఈ భామ తన అందాలను ఆరబోయడంలో అందవేసిన చేయి..ఈ భామకు చాలా మంది ఫాలోవర్లు ఉన్నారు.



## చీర జాకెట్‌లో దేవియాని శర్మ.. సోయగాలు..

**ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, జూలై 7:** ఇటీవల వచ్చిన సేవ్ ది టైగర్స్, షైతాన్ సిరీస్ లలో నటించి ఆకట్టుకున్న నటి 'దేవియాని శర్మ'. తాజాగా ఈ భామ చీర జాకెట్ లో సోయగాలతో ఆకట్టుకుంటుంది.





## ఎద అందాలతో... సీరత్ కపూర్..

**ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, జూలై 7:**

హీరోయిన్ సీరత్ కపూర్ తాజాగా తన ఎద అందాలను ఆరబోస్తూ తాజాగా సోషల్ మీడియాలో షేర్ చేసిన పిక్స్ వైరల్ అవుతున్నాయి.

## కన్న బిడ్డనే కతం చేసిండ్రు..

### వీళ్లు తల్లిదండ్రులు లేక రాక్షసులా భాయ్!

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, జూలై 7:** కన్నబిడ్డలకు ఏ చిన్న కష్టమొచ్చినా ప్రాణం ఇచ్చే తల్లిదండ్రులను చూస్తాం కానీ, బెంగళూరులో జరిగిన ఈ దారుణం చూస్తే మాత్రం దిమాక్ ఖరాబ్ అయిపోతుంది. కంటికి రెప్పలా కాపాడాల్సిన కన్నవారే కాలయముళ్లయి, కేవలం 11 నెలల పసికందును చంపేసి, అది ఏదో కిందపడి చనిపోయిందని యాక్సిడెంట్ డ్రామా ఆడారు...కథ ఏందంటే.. మొగుడు శేఖప్ప,




పెండ్లాం విజయలక్ష్మిల మధ్య లడాయిలు ఎక్కువ ఉండేవి. జూన్ 9 మధ్యాహ్నం ఇద్దరి మధ్య గట్టిగా రచ్చ నడిచింది. ఆ గొడవలో పాప ఏడుస్తుందని తల్లి విజయలక్ష్మి కాలితో తన్నింది. దాంతో ఆవేశంలో తండ్రి శేఖప్ప ఆ చిన్నారిని పైకి లేపి బలంగా నేలకేసి కొట్టిండు. పాప అక్కడికక్కడే ఖతమైపోయింది. హాస్పిటల్‌కు తెచ్చినప్పుడు డాక్టర్లకు డౌట్ వచ్చి పోలీసులకు చెప్పారు. పోలీసులు వాళ్లను తమదైన స్టైల్‌లో అడిగేసరికి అసలు విషయం ఒప్పుకున్నారు. విజయలక్ష్మికి బయట ఎవరితోనో అఫైర్ ఉందని, అందుకే పాపను సరిగ్గా చూసుకునేది కాదని సాక్షులు చెబుతున్నారు.ఈ కసాయి మొగుడు, పెళ్లాం ఇద్దరినీ అవలహళ్లి పోలీసులు అరెస్ట్ చేసి, జైలుకు పంపించారు. వీళ్లకు గట్టిగా పడాల్సిందేనని జనాలు మండిపడుతున్నారు.



## మూవీ సెట్స్‌లోకి అడుగుపెట్టిన వెంకటేష్..

### కీలక షెడ్యూల్ షురూ

**ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, జూలై 7:**

టాలీవుడ్ స్టార్ హీరో విక్టరీ వెంకటేష్, కళ్యాణ్ రామ్, సక్సెస్‌ఫుల్ డైరెక్టర్ అనిల్ రావిపూడి కాంబినేషన్‌లో వస్తున్న మోస్ట్ ఎవైటెడ్ మల్టీస్టారర్ మూవీ.. ఇటీవల అనిల్ రావిపూడి-వెంకటేష్ కాంబోలో వచ్చిన 'సంక్రాంతికి వస్తున్నాం' వంటి బ్లాక్ బస్టర్ హిట్ తర్వాత వస్తుండటంతో ఈ మల్టీస్టారర్ చిత్రంపై భారీ అంచనాలు నెలకొన్నాయి. ఇందులో వెంకటేష్ సరసన కీర్తి సురేష్ హీరోయిన్‌గా నటిస్తుండగా, కళ్యాణ్ రామ్‌కు జోడీగా కృతి శెట్టి నటిస్తోంది. షైన్ స్క్రీన్స్ బ్యానర్‌పై సాహు గారపాటి భారీ ఎత్తున నిర్మిస్తున్న ఈ ప్రతిష్టాత్మక చిత్రాన్ని సురేష్ ప్రొడక్షన్స్, శ్రీమతి అర్చన, జీ స్టూడియోస్ సంస్థలు సంయుక్తంగా సమర్పిస్తున్నాయి. ఇటీవల పూజా కార్యక్రమాలు పూర్తి చేసుకున్న ఈ సినిమా షూటింగ్ శరవేగంగా జరుపుకుంటోంది. కళ్యాణ్ రామ్ బర్త్‌డే సందర్భంగా విడుదల చేసిన ఆయన ట్రెడిషనల్ లుక్ పోస్టర్‌కు ప్రేక్షకుల నుంచి ఊహించని రేంజ్‌లో రెస్పాన్స్ వచ్చింది.

## మియాపూర్‌లో కిరాతకం.. మొగుడిని ఖతం చేసి, లవర్‌తో కలసి బోర్డర్ల పాతేసిన భార్య!...

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, జూలై 7:** నిజామాబాద్‌లో మొగుడికి నరాల ద్వారా హార్పిక్ ఎక్కి చంపిన ఘోరం మరువకముందే.. హైదరాబాద్ మియాపూర్‌లో ఇంకో ఖతర్నాక్ సీన్ బయటపడింది. ఓ కిరాతక మహిళ తన అక్రమసంబంధానికి అడ్డు వస్తున్నాడని కట్టుకున్న మొగుడిని ప్రియుడితో కలిసి చంపేసింది. పైగా ఎవరికీ డౌట్ రాకుండా బాడీని తీసుకెళ్లి మహారాష్ట్ర బోర్డర్ల తగలబెట్టి పూడ్చిపెట్టింది. తొమ్మిది నెలల తర్వాత ఈ పాపం పగిలి అసలు నిజం బయటపడ్డది.కథ ఏందంటే.. నవంబర్‌లో సత్యవతి అనే ఆమె తన మొగుడు వెంకటేష్ (45) కనిపించలేదంటూ మియాపూర్ పోలీస్ స్టేషన్‌లో మిస్సింగ్ కంప్లైంట్ ఇచ్చింది. పోలీసులు కేసు ఫైల్ చేసి ఆమె ఫోన్ కాల్ డేటా తీస్తే.. ఒకటే నంబర్ నుండి పదే పదే ఫోన్లు రావడం, గంటల కొద్దీ మాట్లాడటం చూసి డౌట్ కొట్టింది. ఆ నంబర్ ఉన్నోడిని పట్టుకొని మన స్టైల్‌లో



అడిగేసరికి అసలు గుట్టు రట్టయింది.నవంబర్‌లోనే మొగుడికి అన్నంలో నిద్రమాత్రలు కలిపి ఇచ్చింది. ఆయన మంచిగ నిద్రపోయినంక దిండుతో ముఖంపై తప్పనిసరిగా ఊపిరాడకుండా చేసి చంపేసింది. ఆ తర్వాత ప్రియుడు, ఇంకో దోస్తుతో కలిసి శవాన్ని కార్ల వేసుకొని మహారాష్ట్ర బోర్డర్ల పెట్రోల్ పోసి తగలబెట్టి, మిగిలిన బాడీని పాతేసింది. తర్వాత అక్కడికి పోయి నెలల డెడ్ బాడీని పోలీసులు బయటకు తీశారు. ప్రస్తుతం ఆ కిరాతక భార్యను పోలీసులు అరెస్ట్ చేశారు. పరారీలో ఉన్న ఆమె ప్రియుడి కోసం వెతుకుతున్నారు.

## వరద గత్తరలో వైరం ఖతం..

### ఎలుకలు, పిల్లులు, పాములు అన్నీ కలసి ఒకే చోట సెటిల్..!

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, జూలై 7:** ఉత్తర భారత్‌ల వర్షాలు దంచికొడుతుంటే, వరదలు వచ్చి వరస పెట్టి ముంచేస్తుంటే.. గిక్కడ ప్రకృతి ఒక మస్తు సీన్ చూపించింది భాయ్. ఆపద వస్తే ప్రాణం కాపాడుకోవడానికి ఎంతటి పగ లైన 'లైట్' తీసుకోవాల్సిందే అని ఈ ముచ్చట నిరూపించింది. మనం రోజూ చూస్తే 'టామ్ అండ్ జెర్రీ' లొల్లికి చెక్ పెడుతూ.. పాములు, కొంగ, ఎలుకలు, పిల్లులు, తాబేలు అన్నీ కలసి ఒకే చోట సెటిల్ అయిపోయాయి. మామూలుగా అయితే ఒకదాన్ని చూస్తే ఇంకొకటి గుటుక్కుమనిపించాలి, కానీ ఇక్కడ సీన్ రివర్స్ అయింది. ప్రాణభయంతో ఉడుకుతున్న ఆ



జీవులు.. "నువ్వు నన్ను ముట్టకు, నేను నిన్ను అనను" అన్నట్టు మస్తు కూల్‌గా ఒకే దగ్గర కూర్చున్నారు. ఒకరికొకరు గిల్లికజ్జాలు పెట్టుకోకుండా, ప్రశాంతంగా దోస్తాన్ చేస్తూ ఉండిపోయారు.ఈ కిర్రాక్ దృశ్యం గుజరాత్‌ల టాక్ నడుస్తోంది కానీ పక్కా లొకేషన్ ఎవరికీ తెల్వదు. ఎవడో ఒకడు గీ అరుదైన సీన్‌ని మొబైల్‌లో బందించి, వాయిస్ ఓవర్ ఇస్తూ సోషల్ మీడియాలో వదిలిపెట్టాడు. అంతే.. ఇప్పుడు గీ వీడియో ఇంటర్నెట్‌ల 'ధూమ్ ధామ్' వైరల్ అవుతోంది. ఇది చూసిన మన పబ్లిక్ అంతా.. "టైం ఖరాబున్నప్పుడు ప్రకృతి అందరినీ ఒకే లైన్లలో నిలబెడుతది రా బై" అంటూ కామెంట్ల పారేస్తున్నారు!

## అడ్డగోలు లోడింగ్..

### గాడి నడుపుతున్నావా, సావుతో ఆటలాడుతున్నావా భాయ్!

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, జూలై 7:** హైదరాబాద్ రోడ్లపై ఓవర్‌లోడింగ్ బ్యాండ్‌లు చూడటం కొత్తేం కాదు కానీ, ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న ఒక వీడియో చూస్తే దిమాగ్ ఖరాబ్ అయిపోవాల్సిందే! ఒక చిన్న గూడ్స్ బండి మీద టన్నుల కొద్దీ మూటలు, పాత సామాన్లు ఎంత ఘోరంగా ఎక్కించారంటే.. అసలు ఆ బండి ఏంటో కూడా గుర్తుపట్టలేనంతగా ఉంది.ఆ సామాన్ల దెబ్బకు డ్రైవర్ సీటు ముందు అద్దం



కూడా పూర్తిగా మూసుకుపోయింది. అంటే, ముందర రోడ్డు ఏముందో, ఏ బండి వస్తుందో కూడా కనిపించలేదు. అయినా సరే, ఆ డ్రైవర్ సాబ్ పక్క కిటికీలకెళ్లి తొంగిచూస్తూ.. అంచనాతో బండిని ఫుల్ స్పీడ్‌లో గుంజుతోంది. "ఇది డ్రైవింగ్ కాదు భాయ్, సీదా సావుకు స్కెచ్ వేయడమే! పైసలు మిగుల్చుకోవాలని ఇట్లా ఇతరుల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారు" అని జనాలు మండిపడుతున్నారు.ఇట్లాంటి "ఖతర్నాక్" డ్రైవర్ల లైసెన్సులు పీకేసి, ట్రాఫిక్ చలాన్లు వేయాలని పోలీసులు నెటిజన్లు డిమాండ్ చేస్తున్నారు.

ON BEHALFOF RRR MEDIA PRIVATE LIMITED. 2-3-603/49A, PATELNAGAR, AMBERPET, HYDERABAD.TELNGANA 500013..
EDITOR:RAMAN RAJU RATHNA.RNI NO:TG/2024/1093, Email:ramannews9@gmail.com Phone:9949152838,7013794396